మునిపల్లి : ఇంటింటి ప్రచారం చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రామచంద్రాపురం: ఆర్సీపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్

గుమ్మడిదల : వీరన్నగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు పాన్నబోయిన వేణు

మునిపల్లి : ఖమ్మంపల్లిలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్

బొల్లారం : మల్లన్న బస్తీలో ప్రచారం చేస్తున్న నాయకులు హనుమంత్ రెడ్డి , బాల్ రెడ్డి , నాయకులు

గుమ్మడిదల : వీరభద్రనగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎంపీపీ సద్దిప్రవీణా విజయభాస్కర్‌రెడ్డి

న్యాల్‌కల్ : హద్నూర్‌లో ప్రచారం చేస్తున్న మండలాధ్యక్షుడు రవీందర్

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

గులాబీ నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేయగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, మే 10

పటాన్‌చెరు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ, మహిళా నేతలు

జిన్నారం: రాళ్లకత్వ తండాలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేస్తున్న నాయకులు

రామచంద్రాపురం: భారతీనగర్ డివిజన్ ఎంఐజీలో ఓట్లు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

నారాయణఖేడ్ : చాంద్‌ఖాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆదర్శప్రాయుడు బసవేశ్వరుడు

వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ

అందోల్, మే 10 : మహాత్మా బసవేశ్వరుడు మనందరికీ.. ఆదర్శ ప్రాయుడని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బసవేశ్వర జయంతి సందర్భంగా శుక్రవారం జోగిపేటలో స్థానిక లింగాయత్ సమాజ్ నాయకులతో కలిసి బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం బసవేశ్వరుడు ఎంతో కృషి చేశాడన్నారు. ఈ సందర్భంగా మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, రంగ సురేశ్, ప్రవీణ్, సత్యనారాయణ, దుర్గేశ్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అందోల్ : జోగిపేటలో బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి

బసవ బోధనలు నేటి తరానికి అవసరం : ఎమ్మెల్యే

పటాన్‌చెరులో బసవేశ్వరుడి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మే 10 : మహాత్మా బసవేశ్వరుడి బోధనలు నేటి తరానికి అవసరం అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలో మహాత్మ బసవేశ్వరుడి జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, ఆర్సీపురం కార్పొరేటర్ పుష్పనగేశ్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పొగాకు బసవేశ్వర్, పరమేశ్‌యాదవ్, అఫ్జల్, జగదీశ్వర్, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ పట్టణంలో బసవేశ్వరుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

కోహీర్, మే 10 : విశ్వగురు మహాత్మా బసవేశ్వరుడు అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని అనుబవ మండపంలో బసవేశ్వరుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంప్ప, మాజీ కౌన్సిలర్ రవికిరణ్ గుప్తా, సుభాశ్, ప్రభు పాటిల్, షేక్ ఫరీద్, తంజీమ్ పాల్గొన్నారు.

నాగల్‌గిద్దలో..

నాగల్‌గిద్ద, మే10 : బసవేశ్వర ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు శివరాజ్ పాటిల్ అన్నారు. శుక్రవారం మండలంలోని బసవ జయంతిని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, మే10 : మహాత్మా బసవేశ్వరుడిని జయంతి వేడుకలను వీరశైవులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని బొంతపల్లి వీరభద్రస్వామి సన్నిధి సమీపంలో ఉన్న మహాత్మ బసవేశ్వరుడి విగ్రహం వద్ద వీరశైవలింగాయత్ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు సద్దివిజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వేణు, వీరశైవలింగాయత్ సమాజం సంఘం సభ్యులు గటాటి రమేశ్ బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలాధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, సంజీవరెడ్డి, లక్ష్మీనారాయణ, వీరశైవులు శివనాగులు, గణేశప్ప, చంద్రశేఖర్, శ్రీనివాస్, నరేశ్, చందు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు నష్టం

ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్, మే 10 : జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను తప్పకుండా గెలిపించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు. అందరూ సంతోషంగా ఉండాలంటే బీఆర్ఎస్‌ను మాత్రమే గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల చందు, షేక్ ఫరీద్, మోహీయొద్దీన్, బండిమోహన్, బరూర్ దత్తాత్రి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో ప్రచారంచేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు



కేసీఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

ఝరాసంగం, మే 10 : అధికారంలోకి వస్తూనే కరువు వెంటబెట్టుకొచ్చిన కాంగ్రెస్‌ను రాష్ట్రం నుంచి తరిమేద్దామని, స్వరాష్ట్రం సాధించి తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటేసి ఎంపీగా గాలి అనిల్‌కుమార్‌ని గెలిపించుకుందమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కి మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నారోత్తం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, నాయకులు పాల్గొన్నారు.

ఝరాసంగం : రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

దౌల్తాబాద్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

హత్నూర,మే 10 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం హత్నూర మండలం దౌల్తాబాద్ నస్తీపూర్, బ్రాహ్మణగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా పని చేసిన అనుభవం ఉందని, ప్రజాసేవ చేయడానికి వచ్చారని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎంపీపీ నర్సింహులు నాయకులు చంద్రాగౌడ్, దామోదర్ రెడ్డి, మధు, స్వామి, ఇబ్రహీం, అజీజ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడి మే 10 : మెదక్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ రెండున్నర లక్షల భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మెదక్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్య ర్థి వెంకట్రామిరెడ్డి గెలుస్తారని శుక్రవారం తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీకి 1.50 లక్షల మెజార్టీ వస్తుందన్నారు. మిగతా నియోజకవర్గాల్లో లక్ష మెజార్టీ బీఆర్ఎస్‌కి లభిస్తుందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి 20వేలకుపైగా మెజార్టీ రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేయించిన సర్వేల్లో సైతం బీఆర్ఎస్ విజయం ఖాయమని తేలిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో ఘోరంగా విఫలయ్యాయని అందుకే మెదక్ పార్లమెంట్‌లోని ఓటర్లు బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడా నష్టపోయిన పంటను పరిశీలించలేదని, రైతులను పరామర్శించలేదని తెలిపారు. అకాల వర్షాలతో రైతులు పంటనష్టపోతే సీఎం హోదాలో కేసీఆర్ స్వయంగా పంటనష్టం పరిశీలించి రైతులకు అండగా నిలిచినట్లు చెప్పారు.

హామీలు ఎగ్గొట్టిన కాంగ్రెస్‌కు ఓట్లు ఎత్తగొట్టాలే..

ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నమ్లిమెట్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరుతున్న చాప్టా(కె) తండావాసులు

నారాయణఖేడ్, మే 10 : గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టిన కాంగ్రెస్‌కు బుద్ధి వచ్చే విధంగా ఎంపీ ఎన్నికల్లో ఓట్లు ఎత్తగొట్టాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహరెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్ నమ్లిమెట్, డీఎన్‌టీ తండాల్లో పర్యటించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంతో పాటు కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ పథకాలను అమలు చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికారం కోసం అమలుకు నోచుకొని హామీలిచ్చి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణపై వివక్ష చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్, నాయకులు రవీందర్ నాయక్, ప్రభాకర్, సత్యపాల్‌రెడ్డి, నవాబ్, భూపాల్, సాయి రెడ్డి, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నారాయణఖేడ్ మండలం దుర్గమ్మ తండా వాసులు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ నాయకులు తమకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని, తమ తండాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీలోనే ఉండాలని నిర్ణయించుకుని తిరిగి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పార్శెట్టి సంగప్ప, నాయకులు ఉన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బొల్లారం, మే 10 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు అమీన్‌పూర్‌లో రోడ్‌షో

అమీన్ పూర్, మే 10 : మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా నేడు ఉదయం 8 గంటలకు బీరంగూడ కమాన్ నుంచి అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల వరకు నిర్వహించే రోడ్‌షోలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డు షోలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్టు

పుల్కల్, మే 10 : పాత కక్షలు మనస్సులో పెట్టుకొని వ్యక్తిని హత్యాయత్నం చేసిన ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపిన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని హన్మానాయక్ తండాకు చెందిన వరసకు పెదనాన్న అయిన లకావత్ కుబ్యాను లకావత్ రమేశ్ పాత కక్షను మనస్సులో పెట్టుకుని ఒంటరిగా ఉన్న కుబ్యాపై పారతో దాడి చేసి తప్పించుకు తిరిగుతున్నాడు. అయితే అప్పట్లో పుల్కల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం లకావత్ రమేశ్ తన ఖాళీ స్థలం వద్ద ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. జోగిపేట సీఐ అనిల్‌కుమార్ సమక్షంలో నేరం చేసింది తనేనని ఒప్పుకోవడంతో అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పర్చి అనంతరం జైలుకు తరలించామని ఎస్సై శ్రీకాంత్ విలేకరులతో తెలిపారు.

సిద్దిపేట డెంటిస్ట్‌కు అరుదైన గుర్తింపు

డా. అరవింద్

సిద్దిపేట కమాన్, మే 10: సిద్దిపేట పట్టణానికి చెందిన తెలంగాణ డెంటల్ దవాఖాన చెందిన డాక్టర్ అరవింద్‌కు మరోసారి అరుదైన గుర్తింపు లభించింది. సౌత్ ఆఫ్రికాలోని స్కూల్ ఆఫ్ డెంటిస్ట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అండ్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ రువాండా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అబ్రహం హెచ్ఎంటీకే ఎండీ ఈ మేరకు బ్యాచ్‌లర్ ఆఫ్ డెంటల్ సర్జరీకి సంబంధించిన ఫైనల్ పరీక్షలో ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ నిర్వహణకు డాక్టర్ అరవింద్‌కు ఆహ్వానం పంపింది. అందులో ఈనెల 13 నుంచి 17 వరకు ఫైనల్ పరీక్షలు జరుగనున్నట్లు తెలిపింది. పరీక్షలకు సంబంధించి క్లినికల్, ల్యాబ్స్ నిర్వహణ, మూల్యాంకనం నిర్వహించనున్నారు. డాక్టర్ అరవింద్‌కు సౌత్ ఆఫ్రికాలోని మెడికల్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ రువాండా డెంటిస్ట్ పరీక్షల నిర్వహణకు మరోసారి ఆహ్వానం రావడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

విజేతలుగా నిలువాలి

కొండపాక(కుకునూరుపల్లి), మే 10 : ప్రణాళికతో కృషి చేసి పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలువాలని ప్రముఖ విద్యావేత్త, ప్రొఫెసర్ వీవీ. బసవరావు, ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక మండలంలోని వెలికట్ట శివారులోని శ్రీకృప ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కళాశాల చైర్మన్ వి.మాల్లారెడ్డి, వైస్ చైర్మన్ మామిడాల శ్రీనివాస్, కార్యదర్శి శశిధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో బీజేపీకి గుణపాఠం తప్పదు

సిద్దిపేట టౌన్,మే 10 : ధన బలంతో బీజేపీ గెలవాలని చూస్తున్నదని..ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర అధ్యక్షుడు ఇదారి మల్లేశం అన్నారు.సిద్దిపేట బీడీ కార్మిక సంఘ కార్యాలయంలో శుక్రవారం వివిధ సంఘాల నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ కులం, మతం పేర్లతో బీజేపీ ప్రజలను విభజించి రాజకీయాలు చేస్తుందన్నారు. సమావేశంలో కార్మికుల సంఘం నేతలు మధు, రాములు, స్వామి, కౌసల్య, లలిత,మనోహర్ పాల్గొన్నారు.